శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## కన్నుల పండుగగా మాతమ్మకు పాలపొంగళ్లు



**కలువాయి ఫి బ్రవరి 4 ప్రభాతవార్త** కలువాయిలోని అరుంధీయవాడ నందు ఆప్రాంత గ్రామ దేవత అయిన మాతమ్మ, పోతుల రాజుకి దేవస్ధానం నందు ఆదివారం కన్నులపండుగగా పాల పొంగళ్ళు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి నుండి సాంప్రదాయ బద్దంగా పాలపొంగళ్ళు పదార్ధాలను అలంకరణగా మేళతాళాలతో ఇండ్ల వద్ద నుండి ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారి సన్నిధానంలో పొంగళ్ళు పొంగించి నివేదన చేశారు. ప్రతి ఏడాది లాగే నిర్వహించే ఈకార్యక్రమానికి దూరప్రాంతాల నుండి ఉండే భక్తులందరు ఆప్రాంతానికి చేరుకొని కార్యక్రమాన్ని కొనసాగించడం ఆనవాయితీ అని వారు తెలిపారు. ఈకార్యక్రమానికి నిర్వహకులు కొంగి కృష్ణా, దండు పెంచల నరసయ్య, కొనుగోటి నవీన్, అన్నీ పోగు రవికుమార్, మంగళ కళ్యాణ్‌రాం, ఆప్రాంత వాసులు కార్యక్రమ ఏర్పాట్లు నిర్వహించారు.

## మత్స్యకారులకు ఆర్ధిక సహాయం చేసిన కావలి ఎమ్మెల్యే



**బిట్రగుంట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** బోగోలు మండలం చెన్నారాయునిపాలెం పంచాయతీలోని తాటిచెట్ల పాలెం మత్స్యకారులకు కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆదివారం ఆయన నివాసంలో ఆర్థిక సహాయం అందజేశారు. ఇటీవల మత్స్యకారుల వలలు దెబ్బతినడంతో జీవనోపాధికి గండిపడింది. దీంతో వలలు బాగుచేసుకునేందుకు మత్స్యకారులు ఎమ్మెల్యేని కలవడంతో ఆయన ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామకాపులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలి



**దుత్తలూరు, ఫిబ్రవరి4, ప్రభాతవార్త** దుత్తలూరు మండలంలోని స్ధానిక తహాశీల్దార్ కార్యాలయంలో ఇంచార్జ్ తహాశీల్దార్ ఎం. గిరీష్ విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో శుక్రవారం నుండి హౌసింగ్ లబ్ధిదా రులకు పూర్తి హక్కులు కల్పించేందుకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించార ని, దీంతో సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు ప్రక్రియ పూర్తిచేయాలని, అధికారులను ఆదేశించారు. మండలంలోని 11సచివాలయాల్లో 680మంది లబ్ధిదారులు ఉన్నారని, ప్రతి లబ్ధిదారుడు ఆయా సచివాలయాల్లో జగనన్న ఇళ్ల పట్టాలను రిజిస్టర్ చేయించుకోవాలని, రిజిస్టర్ చేయడానికి అధికారులు సిద్ధంగా ఉన్నారని, ప్రతి లబ్ధిదారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, జిల్లాలో రిజిస్ట్రేషన్ ప్రక్రియలో మన మండలాన్ని మొదటి స్ధానంలో ఉంచుతారని కోరారు ఆర్ఐ అర్షద్, సీనియర్ అసిస్టెంట్ గులాం, అటెండర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## టాలెంట్ టెస్ట్‌లో జలదంకి విద్యార్దులు అదరహో



**జలదంకి, ఫిబ్రవరి4, ప్రభాతవార్త:** ప్రతిభాపరీక్షలో జలదంకి జిల్లాపరిషత్ విద్యార్ధినులు తమ అత్యుత్తమ ప్రతిభ కనపరచి అదరహో అనిపించారు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాసంఘం వారు ఉదయగిరి నియోజకవర్గ స్ధాయిలో ఆదివారం టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. వింజమూరు వై, ఆర్ జూనియర్ కళాశాలలో జరిగిన ఈపోటీలలో జలదంకి విద్యార్థులు ఏకంగ టాప్ టెన్‌లో ముగ్గురు నిలవడం విశేషం. పదవతరగతి విద్యార్ధులకుమాత్రమే నిర్వహించిన ఈపరీక్షలలో పివిఎల్ తెజశ్రీ నాలుగు, పి. లక్ష్మీరోహిణి ఏడు, జి. బినోదిని పదవ ప్లేస్‌లో నిలిచి అందరి అందరి మన్ననలను పొందారు. ఈవిద్యాకుసుమాలకు 5వేలు, 3వేలు, 3500 నగదు బహుమతులు అందజేసి నిర్వాహకులు విజేతలను అభినందించారు బహుమతి ప్రధానోత్సవంలో పాఠశాల ఉపాద్యాయులు వై మాల్యాద్రి, ఎం రమేష్‌లు పాల్గొన్నారు. ఈసందర్భంగ పాఠశాల ప్రధానోపాద్యాయుడుకొండారెడ్డి విద్యార్ధుల ప్రతిభనుగూర్చి కొనియాడారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాదించి ఉన్నతశాఖరాలకు చేరుకోవాలని అకాంక్షించారు

## కమిటీల నియామకం

**నెల్లూరు ఫిబ్రవరి 4, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు కమిటీలో, కావలి నియోజకవర్గానికి చెందిన బీద గిరిధర్‌యాదవ్‌ని పార్లమెంటు ఉపాధ్యక్షుడు, మంచాల ప్రసాద్‌ని కార్యదర్శి, బుల్లా కృష్ణారెడ్డిని పార్లమెంటు రైతు విభాగ ఉపాధ్యక్షులుగా నియమించిన్నట్లు టీడీపీ నెల్లూరు పార్లమెంటు అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నాడు.

## అన్న మాట కోసం నరసరావుపేట బరిలో దిగా : ఎమ్మెల్యే



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సైనికుడిలా ఆయన ఆదేశిస్తే దేనికైనా సిద్ధం. ఆయన మాట వినడంలో శిరసా వహిస్తానని అందుకే అన్న ఆదేశాల మేరకే నరసరావుపేట ఎంపీగా బరిలో దిగుతున్నానని అన్నారు. సోషల్ మీడియాలో నాపై అసభ్య ప్రచారాలు చేస్తున్నారని అవ్వన్నీ పట్టించుకునే పరిస్థితిలో నేను లేనని అన్నారు. ఆదివారం సాయంత్రం నెల్లూరు నగరంలోని రాజన్న భవన్ వద్ద వైసీపీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ నెల్లూరు నగరంలో ముస్లిం మైనార్టీలకు సువర్ణ అవకాశం వచ్చిందని, సమిష్టిగా పనిచేసి ఖలీల్ అహ్మద్‌ని శాసనసభకు పంపించుకుందామని ఆయన పిలుపునిచ్చారు. తన రాజకీయ ఎదుగుదలకు పూర్తిగా సహకరించిన నెల్లూరు నగర ప్రజలకు రుణపడి ఉంటాను అన్నారు. రాబోయే రోజుల్లో ప్రియతమ నేత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల ఆశీస్సులు అందించాలని కోరారు. ఒక సామాన్యుడికి అవకాశం కల్పించిన జగనన్నకు ధన్యవాదాలు తెలిపారు. నెల్లూరు నగరంలో తనను ఆశీర్వదించినట్లే ఖలీల్ అహ్మద్‌ని నగర ప్రజలు ఆశీర్వదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర నియోజకవర్గ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 30 కుటుంబాలు జనసేనలో చేరిక

**వెంకటాచలం పిబ్రవరి 4 ప్రభాతవార్త** మండల పరిదిలో కంటేపల్లి గ్రామంలో 30 కుటుంబాలు సర్వేపల్లి నియోజకవర్గ జనసేన నాయకుడు బోబ్బేపల్లి సురేష్‌నాయుడు ఆద్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. జనసేన పార్టీలో చేరిన యువతకు సేరేష్‌నాయడు పార్టీ కండవ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన యువతకు పార్టీ అండగా నిలుస్తుందని రాబోయే ఎన్నికల్లో జనసేన టిడిపి ఉమ్మడి అభ్యర్ది గెలుపుకు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని సూచించారు.

## మంత్రి కాకాణిని కలిసిన సిటీ అభ్యర్ధి ఖలీల్ అహ్మద్



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌ఛార్జీగా నియామకమైన డిప్యూటీ మేయర్ ఖలీల్ అహ్మద్ ఆది వారం ఉదయం నెల్లూరు నగరంలోనిక్యాంపు కార్యాలయంలో రాష్ట్రవ్యవసాయ, సహకార శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. పలువురు ముస్లిం మైనార్టీ నేతలు పాల్గొన్నారు.

# పేదవాడి ఇంటికి పెన్షన్ నడిపించాం

### శుంకుస్ధాపనలు కాదు,, ప్రారంభోత్సవాలు చేస్తున్నాం,,
### ప్రజలు కోరుకున్న అభివృద్ధి చేయడం లక్ష్యం
### మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



**వెంకటాచలం పిబ్రవరి 4 ప్రభాతవార్త** దేశ చరిత్రలో ఎవ్వరు చేయనని విదంగా పేదవాడి ఇంటికి 1వ తేది వేకువజామ ఇంటికి వచ్చి తలుపు తట్టి పెన్షన్ అందజేసిన పేదవాడి కల సహకారం చేశామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిదిలోని కనుపూరు గ్రామంలో సచివాలయ ముస్లీమ శ్మశనవాటిక ప్రహరిగోడను మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రారంభించారు. ప్రజలుచ కోరుకున్న అభివృద్ధి పనులను పూర్తి జేయడమే లక్ష్యంగా పనిచేస్తుమన్నారు. గత ప్రభుత్వం శుంకుస్ధాపన, శిలఫలాకాలకు మాత్రమే పరిమితమైనది అన్నారు. అన్ని వర్గాలు సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి జనరంజకపాలన అందిస్తున్నారని ప్రతి ఒక్కరికి డిబిటి, డైరక్టట్ అకౌంట్ ద్వారా ప్రభుత్వ పధకాలు ఖాతాలో నమ చేయడం జరుగుతుందన్నారు. ఎన్నో దశాబ్దలుగా ఎటువంటి హక్కులు లేకుండా భూమి సాగుచేసుకుంటున్న రైతులకు సంపూర్ణ హక్కులు కల్పిస్తునట్లు తెలిపారు. 20 ఏళ్లుగా భూమి సాగుచేస్తున్న రైతులకు పట్టాలు పంపిణి వంటి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకోని రైతులకు పూర్తి హక్కులు కల్పిడం జరిగిందన్నారు. గ్రామంలో వ్యక్తి గత సమస్యలు తప్ప గ్రామ అభివృద్ధికి ఒక్క అర్జీ కూడ రాకుండా ఉండే విదంగా చర్యలు చేపట్టనట్లు మంత్రి తెలిపారు. అర్హత ఒక్కటే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు గుర్తు చేశారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు రాబోయే రోజుల్లో వేగవంతగా చేస్తామన్నారు. ఈకార్యక్రములో ఎంపిడివో ముజిబున్నిసా, ఎంపిపి మందా కవిత, ఉప ఎంపిపి, కనుపూరు కోదండరామిరెడ్డి, జిల్లా వైసిపి ఉపాద్యాక్షులు మందల వెంకటశేషయ్య సర్పంచ్ నాటకం శ్రీనివాసులు, మండల కన్వీనర్ మోహన్‌నాయడు, తదితరులు పాల్గోన్నారు.

# ఏపీఆర్ఎస్ఏ రాష్ట్ర కార్యవర్గ సమావేశం



**నెల్లూరు అర్బన్, ఫిబ్రవరి4, ప్రభాతవార్త** విజయ వాడలోని రెవెన్యూ భవన్‌లో రాష్ట్ర అధ్యక్షులు బొప్ప రాజు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఆదివారం జరిగిన సమావేశంలో హత్య కాబడిన విశాఖ రూరల్ మండల తహాశీల్దార్ రమణయ్యకి ఘన నివాళులు అర్పించి, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపి వారి కుటుంబానికి ప్రభుత్వం ద్వారా న్యాయం జరిగే వరకు ఏపీఆర్ఎస్ఏ వారికి అండగా ఉండేందుకు, 2024ఎన్నికల బడ్జెట్‌ను విడుదల చేయాలని ఏకగ్రావంగా తీర్మినించారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న చేబ్రోలు కృష్ణమూర్తి డిప్యూటీ కలెక్టర్‌గా పదోన్నతి పొందడంతో వారి స్ధానంలో ఏలూరు జిల్లా అధ్యక్షులు కంచర్లపల్లి రమేష్‌ని, ఏపీఆర్ఎస్ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాష్ట్రకార్యవర్గం ఏకగ్రావంగా ఎన్నిక చేయడం జరిగింది. ఈ సమావేశంలో నెల్లూరు డివిజన్ యూనిట్ కార్యదర్శిగా పనిచేసి, పదవీ విరమణ పొందిన అనంతరాజు నాగరాజుని రాష్ట్రకార్యవర్గ సభ్యులతో కలిసి జిల్లా నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ రాష్ట్రకార్యవర్గ సమావేశంలో మన జిల్లా అధ్యక్షులు అల్లంపాటి పెంచల రెడ్డి, కార్యదర్శికె. డానియల్ పీటర్‌రావు పాల్గొన్నారు.

# ఆగిన అభివృద్ధిని కొనసాగిద్దాం.....టిడిపిని గెలిపిద్దాం...



**ఉదయగిరి, ఫిబ్రవరి4, ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉదయగిరి నియోజకవర్గ మాజీ శాసనస భ్యులు బొల్లినేని రామారావు అధ్యక్షతన బెంగ ళూ రీన గర్‌లోని కళ్యాణ్‌నగర్‌లో గల కొంగన్ సము దాయ భవనంలో ఉదయగిరి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమా వేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న బొల్లినేని రామారావు కార్య కర్తలతో మాట్లాడుతూ బెంగళూరు పట్టణానికి వ్యాపార, ఉద్యోగ రిత్యా జీవనోపాధికోసం వచ్చిన వా రిలో 1500మంది కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో బొల్లినేని రామా రావు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి వచ్చిన తెలుగు ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలి పారు. 2014నుండి 2019 మధ్య ఉదయ గిరి, వింజమూరు పట్టణాలలో ఆసుపత్రు లు, సబ్‌స్టేష న్లు, 3నేషనల్ హైవేలు నియోజకవర్గానికి తెచ్చిన ఘనత ఒక్క తెలుగుదేశం పార్టీకే చెందు తుందని, ఒక్క కొండాపురం మండలంలో చింతలదేవి ప్రాజెక్టును తెచ్చింది తెలుగుదేశం పార్టీ అని, ఉదయగిరి నియోజకవర్గంలో 3,600కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేశాయని, కానీ వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి అనే మాటే లేకుండా పోయిందన్నారు. ఉదయగిరిలో రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కచ్చితంగా గెలుస్తుందని, టిడిపి ప్రభుత్వంలో ఉదయగిరి నిరుద్యోగ యువత కోసం ఉపాధికల్పించే విధంగా పరిశ్రమలు తీసుకుని వస్తానని, ఉదయగిరి పర్యాటక రంగంగా చేసి ఆది అభివృద్ధిని కొన సాగిస్తామని తెలిపారు. అదేవిధంగా బెంగళూరులో నివశిస్తున్న ఉదయగిరి ప్రాంత వాసులకు అందుబాటులో ఉండి ఏ కష్టం వచ్చినా ముందుంటానని తెలిపారు. ప్రతిఒక్కరూ తమవంతుగా కృషిచేసి రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించుకుని చంద్రబాబునాయుడిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తన తండ్రి అయిన బొల్లినేని రామా రావు చేతుల మీదుగా 30మందికి ఉపాధి కల్పించే విధంగా ఒక సాఫ్ట్‌వేర్ రంగాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. బెంగుళూరులో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని మాజీ ఏఎంసి చైర్మన్ వెంకటరెడ్డి నిర్వహణలో విజయవంతం చేశారు. మన్నేటి వెంకటరెడ్డి బొల్లినేని రామారావుకు అండగా ఉంటూ నియోజకవర్గంలో రాష్ట్రం వెలుపల తెలుగుదేశం పార్టీకి సంబంధించిన ఏ కార్యక్రమం జరిగినా అండగా ఉంటూ నిర్వహణ బాధ్యతలు తీసుకుని తెలుగుదేశం పార్టీ గెలుపుకొరకు సాయశక్తులా కృషి చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు టి. వెంకటరత్నం. వెంకటేశ్వర్లు, వికాస్ హరికృష్ణ, మధు, ఓంకార్, రవీంద్రబాబు, జగసేన నాయకులు చింతల శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు అమ్ముడుబోయిన షర్మిల : ఎమ్మెల్యే



**బుచ్చి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** సింహంలాంటి వ్యక్తి మహానాయకుడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి బిడ్డ అయివుండి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సోదరి అయి వుండి చంద్రబాబునాయుడుకి అమ్ముడుబోయి న షర్మిల కాంగ్రెస్ నాయకుల చేతులలో కీలు బొమ్మ అయిందని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి విమర్శించారు. బుచ్చి రెడ్డిపాళెంలోని నగరపాలక పంచాయితీలో వైసిపి పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు ఆనాడు దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని ఎఫ్ఐఆర్‌లో చేర్చి, ఓదార్పు యాత్ర చేయనివ్వకుండా మీ అన్న జగన్‌మోహన్‌రెడ్డిని 16 నెలలో జైలులో పెట్టించిన సోనియాగాంధీ కాళ్ళ దగ్గరకు నువ్వు వెళ్లడం చాలా హేయమైన చర్య అని ఆయన విమర్శించారు. నిన్ను విమర్శించాలంటే మహానేత వైఎస్ఆర్, మానాయకుడు జగన్‌మోహన్‌రెడ్డి అడ్డువస్తున్నారని అన్నారు. కేవలం పదవీకాంక్షతో నువ్వు కాంగ్రెస్‌పార్టీలో చేరి, చంద్రబాబునాయుడుకి వందో, రెండు వందల కోట్లకో అమ్ముడు బోయావని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డిపాళెంలో ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి 2 కోట్లా 60 లక్షల 40 వేల రూపాయాల అభివృద్ది పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. దామరమడుగులో 20 లక్షలు జిజిఎంపి నిధులతో నిర్మించిన సైడ్ డ్రైన్లు అంతర్గత సిమెంట్‌రోడ్డు ప్రారంభించారు. అలాగే రేబాలలో 20 లక్షలతో నూతనంగా నిర్మించిన సైడ్ కాలువలు, అంతర్గత సిమెంట్‌రోడ్లు ప్రారంబోత్సవం చేశారు. నాగమాంబాపురంలో ఎంజిఎన్‌ఆర్‌జిఎస్ నిధులు 43.60 లక్షలతో నూతనంగా నిర్మాణం చేసిన సచివాలయాన్ని ప్రారంభించారు. సచివాలయం నిర్మాణం చాలా బాగుందని వైసిపి నాయకులు కత్తి మహేష్‌ని ఆయన అభినందించారు. చెల్లాయపాళెం గ్రామంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధీహామి పథకం మరియు వ్యవసాయశాఖ నిధులు 21.80 లక్షలతో నూతనంగా నిర్మించిన వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ భవనం ప్రారంభోత్సవం చేశారు. బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ రామచంద్రపురంలో రాజ్యసభసభ్యులు బీదమ స్తాన్‌రావు నిధులతో సిమెంట్‌రోడ్డు నిర్మాణాలకు ఆయన ప్రారంబోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయనకు రామచంద్రాపురంలో మహిళలు హారతులతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాళెం నగర పాలక పంచాయితీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, సచి వాలయాల కన్వీనర్ మోర్ల మురళీ, సీనియర్‌నా యకులు యర్రంరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, జొన్నవాడ దేవస్ధానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, నగర అద్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, మండల పార్టీ అద్యక్షులు చెర్లో సతీష్‌రెడ్డి, కౌన్సిలర్లు కోటం రెడ్డి లలితారెడ్డి, షేక్, షాహుల్, షేక్ .షకిలా బే గం, కంతా అనంతమ్మ, చీర్ల ప్రసాద్‌యాదవ్, బెల్లం మల్లారెడ్డి, రాచూరు సత్యనారాయణ, యరటపల్లి శివకుమార్‌రెడ్డి, రహమత్‌భాషా, నాగరాజు, కౌన్సిలర్ శ్రీదేవి, మోర్ల జయంతి, బిట్రగుంట ప్రమీలమ్మ, నాగరాజు, పుట్టా లక్ష్మీకాంతమ్మ, చల్లాయపాళెం వెంకయ్య, పఠాన్‌మహబూభాషా ( చాందనీ), నాగ సుబ్బారెడ్డి, చల్లాయపాళెం సర ్పంచ్ రజీనికాంత్, మురళీ, రేబాల సర్పంచ్ లఘంతోటి బాగ్యలక్ష్మీ, లఘంతోటి మస్తానయ్య, సెక్రటరీ శ్యామ్, నాయకులు నాగసుబ్బారెడ్డి దయాకర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాసులురెడ్డి, నాగమాంబాపురం నాయకులు కత్తిమహేష్, సర్పంచ్ వెంకటరమణమ్మ, వవ్వేరు నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, రామ చంద్రాపురంనాయకులు పెంచలయ్య, రమణారెడ్డి ,రామ చంద్రారెడ్డి, అవినా ష్‌రెడ్డి, శ్రీనివా సు లురెడ్డి, నాగిరెడ్డి ద్వారకనాద్‌రెడ్డి, మహిళానాయకు రాలు బట్టా

## ఎస్సై శివకృష్ణారెడ్డికి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు



**ముత్తుకూరు, ఫిబ్రవరి4, ప్రభాతవార్త** మండలంలో 4సంవత్సరాలు 7నెలలు ఎస్సైగా విధులు నిర్వహిం చిన శివకృష్ణారెడ్డికి ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సిఐ మా ట్లాడుతూ శివకృష్ణారెడ్డి మండలంలో మంచిపేరు తెచ్చుకున్నారని, ఎలాంటి కేసులనైనా చాకచక్యంగా వ్యవహరించి కేసులు చేధించేవారన్నారు. విధి నిర్వహణలో ఎలాంటి రాజీ పడకుండా నిబద్ధతో పనిచేశారన్నారు. తుఫాను సమయంలో తన సొంత నిధులతో భోజనాలు ఏర్పాటు చేయడం, ముత్తుకూరు క్రీడాకారులకు వాలీబాల్ స్టేడియం ఏర్పాటు చేసి ప్రజల మనన్నలు పొందారన్నారు. ఇలాంటి అధికారి బదిలీపై వెళ్లడం చాలా బాధాకరంగా ఉందన్నారు. ఉద్యోగ రిత్యా బదిలీపై ఎవరైనా వెళ్లాల్సిందేనన్నారు. అనంతరం అక్కడికి వచ్చిన వక్తలు శివకృష్ణారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల సిఐలు, ఎస్సైలు, వైసీపీ మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సర్వర్లు పనిచేయక రిజిష్ట్రేషన్లకు అంతరాయం

**బిట్రగుంట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** బోగోలు మండలంలో జగనన్న కాలనీలకు సంబంధించి లబ్దిదారులకు ఇంటి నివేశన స్థలాలు రిజిస్ట్రేషన్ చేసేందుకు ఆదివారం పలుచోట్ల సర్వర్లు పనిచేయకపోవడంతో తీవ్ర అంతరాయం కలిగింది. సర్వర్లు మొరాయించడంతో లబ్దిదారులు, రెవెన్యూ సిబ్బంది పలు సచివాలయాల వద్ద పడిగాపులు కాయాల్సి వచ్చింది. ఈ నెల 9వ తేదిలోగా జగనన్న కాలనీలకు సంబంధించి లబ్దిదారులకు ఇంటి నివేశన స్థలాల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించడంతో రెవెన్యూ సిబ్బంది తలలు పట్టుకుంటున్నారు. ఇకనైనా సర్వర్లు సక్రమంగా పనిచేసేలా సాంకేతిక లోపాలను సరిదిద్దాల్సి వుంది.

## ఈ నెల 6న కావలిలో ప్రత్యేక విద్యుత్ అదాలత్

**కావలి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కావలి వారి ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేది కావలి ఉదయగిరి రోడ్డులోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో ప్రత్యేక విద్యుత్ అదాలత్ జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కావలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.యస్.బెనర్జి తెలిపారు. ఈ ప్రత్యేక విద్యుత్ అదాలత్ మంగళవారం ఉదయం 11.30 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. ఈ విద్యుత్ అదాలత్‌లో చైర్‌పర్సన్ విశ్రాంత న్యాయమూర్తి వి.శ్రీనివాస ఆంజనేయమూర్తి, ఆర్థిక సభ్యులు కె.రామమోహన్‌రావు, సాంకేతిక సభ్యులు యస్.యల్.అంజనీకుమార్, స్వతంత్ర సభ్యులు జి.ఈశ్వరమ్మలు పాల్గొంటారని తెలిపారు. ఈ అధికారులచే కావలి డివిజన్ పరిధిలోని కావలి, కలిగిరి, అల్లూరు సబ్‌డివిజన్స్‌కు సంబంధించి ప్రత్యేక విద్యుత్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అదాలత్‌లో ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొంటారని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు పరిష్కారం కాని సమస్యలు రాతపూర్వకంగా ఫిర్యాదు ద్వారా తెలియపరిచి వారి సమస్యలను పరిష్కరించుకోవచ్చుని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ




**బిట్రగుంట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** బోగోలు మండలం జక్కేపల్లిగూడూరు కమ్మ పాళెం అంగన్వాడీ కేంద్రంలో సిఆర్‌డబ్ల్యుడిఎస్ సంస్థ అధినేత స్వర్గీయ ఏగూరి జాకబ్ 60వ జయంతి సందర్భంగా పిల్లలకు ప్లేట్లు, గ్లాసులు, వాటర్ బాటిళ్లు సంస్థ ప్రతినిధి టోనిజయకర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేసి విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి నెల్లూరు పార్లమెంట్ కార్యదర్శిగా మంచాల



**కావలి రూరల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ కార్యదర్శిగా కావలి పట్టణం 31వ వార్డు టిడిపి ఇన్‌చార్జ్ మంచాల ప్రసాద్‌ను టిడిపి నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ నియమించారు. ఈ సందర్భంగా మంచాల ప్రసాద్ మాట్లాడుతూ నాకు ఈ పదవి రావడానికి సహకరించిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్రకు, కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడుకు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లకు, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్రకు కృతజ్ఞతలు తెలిపారు. అందరిని కలుపుకుని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. అలాగే నాకు పదవి వచ్చేందుకు సహకరించిన వారికి పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. మంచాల ప్రసాద్‌కు పదవి రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## జిల్లాస్థాయి టాలెంట్‌టెస్ట్‌లో ఠాగూర్ విద్యార్థుల ప్రతిభ




**అనుమసముద్రంపేట ,ఫిబ్రవరి4,ప్రభాతవార్త :** అపస్మా ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు జిల్లాస్థాయిలో నిర్వహించిన మనోహర్‌రెడ్డి మెమోరియల్ టాలెంట్ సెర్చపరిక్షలో ఏఎస్‌పేటలోని ఠాగూరు పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ , డైరెక్టర్ సి.హెచ్.వెంకటరమణారెడ్డి, కె.దొరస్వామిరెడ్డిలు మాట్లాడుతూ టాలెంట్ టెస్ట్‌లో జిల్లాస్థాయిలో ప్రథమస్థానాన్ని కె.మోహన్‌నరేంద్ర, వి.యశ్శితలు సాధించారని ప్రతిభ కనపరచిన విద్యార్థులకు తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి అపుస్మస్టేట్ సీనియర్ వైస్‌ప్రెసిడెంట్ ఎం.వి.సుబ్బారెడ్డి, అపస్మా జిల్లా అధ్యక్షులు నేలనూతన శ్రీధరలు 2వేల రూపాయల నగదు బహుమతి, షీల్డ్ , మెడల్, సర్టిఫికేట్ అందజేశారన్నారు. జిల్లాస్థాయిలో మొదటిస్థానంలో నిలిచిన విద్యార్థులను ఠాగూర్ పాఠశాల కరస్పాండెంట్ సి.హెచ్.వి.రమణారెడ్డి, డైరెక్టర్ దొరస్వామిరెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను అభినందించారు.

## ప్రాజెక్ట్ కాలనీలో వీధి దీపాలు లేక ఇక్కట్లు

**అనంతసాగరం ,ఫిబ్రవరి4,ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల ప్రాజెక్టు కాలనీలో వీధి దీపాలు లేక కాలనీవాసులు ఇక్కట్లు పడుతున్నట్లు కాలనీవాసులు తెలిపారు. రాత్రి వేళల్లో చాలా ఇబ్బందులకు గురవుతున్నామని, అధికారులకు ఎన్నిమార్లు విన్నవించినా స్పందించడం లేదన్నారు. ఉన్నతాధికారులు స్పందించి ప్రాజెక్టు కాలనీలో వీధిదీపాలు వేయించాలని వారు కోరారు.

## రానున్నది ప్రజా ప్రభుత్వమే



**కోవూరు పిబ్రవరి 4 ప్రభాతవార్త :** ప్రజలు ఎదురు చూస్తున్న ప్రజా ప్రభుత్వం త్వరలో వస్తుందని కోవూరు టిడిపి ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి అన్నారు. కోవూరు మండలం గుమ్మళ్లదిబ్బ గ్రామంలో ఆదివారం ప్రతి అడుగు ప్రజలకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు స్థానిక కోదండరామస్వామి వారి ఆలయంలో జనసేన జిల్లా అధ్యక్షులు మనుక్రాంతిరెడ్డితో కలిసి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు బాబు షూరిటీ-జాబ్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా అమలు చేయనున్న పథకాలపై మహిళలకు వివరించారు. మహిళల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వారి కొరకు ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం,3 సిలిండర్లు ఉచితంగా అందచేయనున్నట్లు తెలిపారు.రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా యువత భవిష్యత్తు బాగుపడాలన్నా అధి తెలుగుదేశం పార్టీకి సాధ్యమని అన్నారు.రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పడక పోతే నిరుద్యోగుల భవిష్యత్తు అందరకారం అయిపోతుందని అన్నారు.జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం మొత్తం సర్వనాశనం అయిపోయిందని అన్నారు.ఉద్యోగులకు కూడా జీతాలు సరిగా ఇవ్వలేని పరిస్థితులలో ప్రభుత్వం ఉందని అన్నారు. ఇంటింటికి వెళ్లిన ఆయనకు మహిళలు బ్రహ్మరధం పట్టి పూల వర్షం కురిపించి హారతులు ఇచ్చారు.ఈకార్యక్రమంలో పార్టీనాయకులు మల్లారెడ్డి,పెంచలయ్య ,చిన్నయ్య, రవీంద్రనాయుడు,దాసిరి మురళీ,నాటకరాణి వెంకట్,ఉయ్యూరు వేణు, వెంకటరమణమ్మ, హరిబాబు, శ్రీకర్‌రెడ్డి,మల్లికార్జునరెడ్డి, పెద్ద సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

**రాపూరు,ఫిబ్రవరి4ప్రభాతవార్త :** మండలంలో ప్రజా సమస్య పరిష్కారానికి కృషి చేయాలని రాపూరు మండల ప్రజా పరిషత్ ఆధ్యక్షురాలుకుమ్మరిగుంట ప్రసన్న కోరారు. ఆదివారం రాపూరు మండల సర్వసభ్య ప్రత్యేక సమావేశం మండల సమావేశ మందిరంలో యంపీపీ కుమ్మరిగుంట ప్రసన్న ఆధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో వున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఆమె అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా పలువురు యంపీటీసిలు మండలంలో విద్యుత్ శాఖ పనితిరు సరిగా లేదంటూ ఆరోపించారు.అయితేతమపరిధిలో తాము పనిచేస్తున్నామని తమ శాఖపై ఆరోపణలు సరికాదంటూ విద్యుత్ శాఖ సబ్‌ఇంజనీర్‌తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు చిగురుపాటి ప్రసన్న,యంపీడీఓ కార్యలయం ఎఓ సిహెచ్ శివబాస్కర రావు, వైస్ యంపీపీలు పోలంరెడ్డిపెంచల రెడ్డి, యాకసిరి వెంకట స్వామి, మండల వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ నెల్లూరు రవీంద్రా రెడ్డి,డిప్యూటీ తహశిల్దార్ సురేఖ, యంపీటీసిలు రేవూరు రామచంద్రయ్య, కోఆప్షన్ సయ్యద్, పలువురు యంపీటీసిలు,పలు గ్రామాల సర్పంచ్‌లు,వివిధ గ్రామ పంచాయితీల సర్పంచ్‌లు తదితరులున్నారు.

## ఆనం రామనారాయణరెడ్డితో నే అభివృద్ధి

**అనంతసాగరం ,ఫిబ్రవరి4,ప్రభాతవార్త :** వెంకటగిరి నియోజకవర్గ శాసనసభ్యులు , ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ ఆనం రామనారాయణరెడ్డితోనే అభివృద్ధి సాధ్యమని అనంతసాగరం మండల టిడిపి సీనియర్ నాయకులు పాతపాటి మధుసూధన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి చంద్రబాబు నాయుడు అరెస్ట్ తట్టుకోలేక గుండెపోటుతో మృతిచెందిన కార్యకర్త ఆంజనేయులురెడ్డి కుటుంబాన్ని పరామర్శించడం అభినందనీయమన్నారు. త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఆత్మకూరు నియోజకవర్గంలో ఆనం సారథ్యంలో తెలుగుదేశం విజయబావుటా ఎగురవేస్తుందన్నారు. మండలంలోని ప్రతి నాయకుడు, కార్యకర్త టిడిఎ అధికారంలోకి వచ్చేలా కష్టపడి పనిచేయాలన్నారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఆరు పథకాలపై మండలంలోని గ్రామాల్లో ప్రనజలకు అవగాహన కల్పించలన్నారు. వైఎస్‌ఆర్ ప్రభుత్వంలో ఆత్మకూరు నియోజకవర్గం అభివృద్ధి కుంటుపడిందన్నారు. త్వరలో ఆనం రామనారాయణరెడ్డి మండలాల్లో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నట్లు మధుసూధన్‌రెడ్డి పేర్కొన్నారు.

## వంగవీటి రంగా విగ్రహ నిర్మాణానికి అళహరి విరాళం



**కావలి రూరల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** కావలి పట్టణంలో ఏర్పాటు చేయనున్న పేద,బడుగు, బలహీన వర్గాల ప్రజానాయకులు స్వర్గీయ వంగవీటి మోహన్‌రంగా విగ్రహ నిర్మాణానికి జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ 1,01,116 రూపాయలు విరాళాన్ని విగ్రహ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. వంగవీటి మోహన్‌రంగాపై వున్న అభిమానాన్ని సుధాకర్ చాటుకున్నారు. ఈ సందర్భంగా వంగవీటి రంగా విగ్రహ కమిటీ సభ్యులు అళహరి సుధాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## జనసేన పార్టీ కార్యాలయాన్ని సందర్శించిన కూసంపూడి



**కావలి రూరల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** జనసేన పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కూసంపూడి శ్రీనివాసులు కావలిలో త్వరలో ప్రారంభిస్తున్న జనసేన పార్టీ కార్యాలయాన్ని ఆదివారం సందర్శించారు. జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ ఆధ్వర్యంలో కావలిలో అన్ని వసతులతో జనసేన పార్టీ కార్యాలయాన్ని నిర్మించారు. ఈ కార్యాలయాన్ని సందర్శించిన కూసంపూడిని జనసేన నాయకులు దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కూసంపూడి మాట్లాడారు. కావలి నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయం అన్ని వసతులతో సువిశాలంగా వుందని తెలిపారు. త్వరలో జరగనున్న వారాహి యాత్రకు జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ వచ్చినప్పుడు పార్టీ కార్యాలయాన్ని సందర్శించే అవకాశం వుందన్నారు. అళహరి సుధాకర్ నాకు అత్యంత ఆప్తులన్నారు. పవన్‌కళ్యాణ్ నియమించిన అళహరి సుధాకర్‌కు అందరు అండదండలు అందించాలన్నారు. ముఖ్యమంత్రిగా పవన్‌కళ్యాణ్‌ను చేసుకోవాలన్నారు. రానున్న ఎన్నికలలో జనసేన, టిడిపి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలన్నారు. అళహరి సుధాకర్ నాయకులకు, కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో వుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కావలి నియోజకవర్గ అధికార ప్రతినిధి మన్నెపల్లి రుషికేష్, రాయలసీమ జోన్ కమిటీ సభ్యులు అలా శ్రీనాథ్, కావలి నియోజకవర్గ కోఆర్డినేటర్ తిరుమలశెట్టి సుధీర్, నాయకులు బెల్లంకొండ మస్తాన్, అగస్టీన్, గుంటుపల్లి క్రిష్ణయ్య, మంద శ్రీను,ఫణి, మనోజ్, నవీన్, మంగళగిరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం




**బుచ్చి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** ప్రపంచ క్యాన్సర్ నివారణ దినోత్సవం సందర్భంగా నారాయణపురం (దక్షణమిట్ట)లో డాక్టర్ చీదరాల చెన్నయ్య నేతృత్వంలో ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు క్యాన్సర్ పట్ల అవగాహన కల్పించారు.కొన్ని సందర్బాలలో కణాలు చాలా వేగంగా అస్తవ్యస్తంగా విభజన జరిగి ఏర్పడే కణసమూహాలు క్యాన్సర్‌గా మారుతాయని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ చీదరాల చెన్నయ్య సూచించారు. ఎక్కువశాతం పొగాకు కారణంగా క్యాన్సర్ బారిన పడుతున్నారని ఆయన తెలిపారు. యువకులు,గుట్కా,సిగిరెట్లు,ఖైనీ వంటి వేసుకోవడం ప్యాషన్ అయిపోయిందని అవి ఎంత ప్రమాదకరమో తెలుసుకోవాలని ఆయన హెచ్చరించారు.ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.ఈకార్యక్రమంలో గ్రామస్తులు,యువకులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యుల సేవలు ప్రశంసనీయం



**కావలి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాలలో పేద, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో వుంటూ రౌండ్‌దిక్లాక్ పియంపి, ఆర్‌యంపిలు అందిస్తున్న ప్రాథమిక వైద్య సేవలు ఎంతైనా అభినంద నీయమని కావ్య ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, పారిశ్రామికవేత్త, తెలుగుదేశం పార్టీ నేత దగుబాటి వెంకట కృష్ణారెడ్డి కొనియాడారు. 'గ్రామీణ వైద్యుల సమైఖ్యతా శంఖారావం మహాసభ విజయవాడలో ఆదివారం జరుగుతున్న సందర్భంగా కావ్య కృష్ణారెడ్డి పచ్చ జెండా ఊపి మహాసభ పోస్టర్లను ఆవిష్కరించారు.వరల్డ్ క్యాన్సర్ డే అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కావలి డివిజన్ పియంపి అధ్యక్షులు పి.వి.రమణయ్య సారథ్యంలో హక్కుల సాధన కోసం విజయవాడ మహాసభకు తరలివెళ్లడం పట్ల అభినందించారు. అందరికి అల్పాహారం ఏర్పాటు చేశారు. గత 60 సంవత్సరాల నుంచి ప్రభుత్వ గుర్తింపు కోరుతూ వినతి పత్రాలు ఇచ్చినా గుర్తింపు రాకపోవడం బాధాకరమన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని గ్రామీణ వైద్యులంతా హక్కుల కోసం చేస్తున్న పోరాటం విజయవంతం కావాలని ఆయన కోరారు. మహాసభకు తరలి వెళ్లే వారికి ఆయన దగ్గరుండి వీడ్కోలు పలికారు. పియంపి కావలి డివిజన్ అధ్యక్షులు పి.వి.రమణయ్య, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, వట్టూరు మస్తానయ్య, చిట్లూరు వీరయ్య, నరసాపురం ప్రసాద్, వై.వి.చలపతిరావు, నంద్యాల మాలిని, తదితరులు పాల్గొన్నారు.

## కోర్టులో ఫైళ్లు మాయమైన కేసులో కాకణి గోవర్ధన్ రెడ్డికి క్లీన్‌చిట్



**మనుబోలు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త** మండల కేంద్రమైన మనుబోలులో ఆదివారం సాయంత్రం స్థానిక వైఎస్సార్ బొమ్మ వద్ద మనుబోలు వీరభద్రదేవాలయం వద్ద వైకాపా నాయకులు బణసంచా కాల్చి స్వీట్ల తినిపించుకుని సంబాలు చేసుకున్నారు. రాష్ట్ర వ్యవసాయ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి పైన కోర్టులో నకిలీ సర్టిఫికేట్లు కేసులో ఫైళ్లు మాయమయ్యాయి. ఆ ఫైళ్లు కాకాణి గోవర్ధన్‌రెడ్డి అదృశ్యం చేశారని మూడేళ్ల నుంచి విచారణ జరుగుతుంది. ఈ నేపథ్యంలో గోవర్ధన్‌రెడ్డికి క్లీన్‌చిట్ ఇచ్చినట్లు సమాచారం అందుకున్నారు. మండల వైకాపా కన్వీనర్ బొమ్మిరెడ్డి హరగోపాల్‌రెడ్డి, మనుబోలు ఉపసర్పంచ్ కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, వైకాపా యువనేత ముంగర రవీంద్రరెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు ముంగర విజయభాస్కర్‌రెడ్డి, మన్నిమాల సాయిమోహన్‌రెడ్డి, నెట్‌క్యాప్ డైరక్టర్ దాసరి భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి స్వీట్లు తినిపించుకున్నారు. మరో రెండు మూడు నెలల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఈ ఫైళ్ల కేసు నండి కడిగిన ముత్యంలా బయటపడ్డాడని నాయకులు అభివర్ణించారు. ఈ సందర్భంగా స్వీట్లు తినిపించుకున్నారు. వెంటనే పార్టీ నాయకులు అందరూ నేరుగా మంత్రి నివాసానికి వెళ్లి గోరవ్ధన్‌రెడ్డిని కలుసుకుని సంతోషాన్ని ఆయనతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు బొమ్మిరెడ్డి మధురెడ్డి, పార్టీ అధికార ప్రతినిధి దాసరి మహేంద్రవర్మ, దువ్వూరు సుధాకర్‌రెడ్డి, చల్లా నవకోటి, చల్లా రవీంద్ర, సోషల్ మీడియా ఇన్‌చార్జి గుంజి రమేష్, తుపాకుల గిరి, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## బోగోలులో యోగి వేమన జయంతి




**బిట్రగుంట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** బోగోలు మండలంలోని బిట్రగుంట, బోగోలు గ్రామాలలో ఆదివారం వేమన యొక్క జ్ఞానం అందరిలో గొప్పగా తీసుకువెళ్లాలన్న ఉద్దేశంతో వేమన జయంతి సందర్భంగా ప్రచార కార్యక్రమం నిర్వహించారు. నెల్లూరు ప్రైత సిద్ధాంతం ప్రభోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. వేమన పద్యాలు ప్రజల్లో వ్యాప్తి చెందాలన్న ఉద్దేశంతో ఈ ప్రచార కార్యక్రమం నిర్వహించినట్లు ప్రైత సిద్ధాంతం ప్రభోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక నెల్లూరు కమిటీ అధ్యక్షులు డి.సురమౌళి తెలిపారు. ఈ కార్యక్రమంలో వేదిక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కోడికత్తి శ్రీను విడుదలకు గవర్నర్ జోక్యం చేసుకోవాలి




**బిట్రగుంట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** కోడికత్తి శ్రీను విడుదలకు గవర్నర్ జోక్యం కల్పించుకోవాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి డిమాండ్ చేశారు. బోగోలులోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం కోడికత్తి శ్రీనును విడుదల చేయాలని ధర్నా నిర్వహించారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి మాట్లాడారు. విశాఖపట్నం విమానాశ్రయంలో జగన్మోహన్‌రెడ్డిపై దాడి చేశారని ఆరు సంవత్సరాల నుంచి బెయిల్ లేకుండా దళితుడిని నిర్బంధించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కోర్టుకు వెళ్లి సాక్ష్యం చెబితే బెయిల్‌పై శ్రీను విడుదల అవుతాడని కానీ అలాచేయకుండా ఈ కేసును ఆయన డ్రామాగా కొనసాగిస్తారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో వైసిపి పాలనలో ఇప్పటి వరకు 1600 మంది దళితులు అక్రమంగా వివిధ కేసులలో జైలులో మగ్గుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సాధు ప్రసాద్, పత్రి రవికుమార్, బత్తిన ఆనందం తదితరులు పాల్గొన్నారు.

## పాపకన్నుపై ఆరోపణలు సరికాదు

**రాపూరు,ఫిబ్రవరి04ప్రభాతవార్త :** మండలంలో సుధీర్ఘ రాజకీయ అనుభవమున్న పాపకన్ను కుటుంబసభ్యులపై భూ ఆక్రమణలు అంటూకొన్ని ఛానల్స్‌లో రాజకీయ ఆరోపణలు చేయడం సరికాదంటూ రాపూరు మండల వైయస్‌ఆర్‌సిపి కన్వినర్,జెసియస్‌కన్వినర్‌లు పాపకన్ను మధుసూధన్ రెడ్డి, దందోలు లక్ష్మీనారాయణ రెడ్డిలు హితవు పలికారు. ఆదివారం రాపూరుమండల పరిషత్ కార్యలయం ఆవరణలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయఅనుభవమున్న పాపకన్ను కుటుంబాన్ని రాజకీయంగా ఎదుర్కోనలేక ఎల్లో మీడియాతో కుమ్మక్కై ఆనం ఇటువంటిపనులకు పాల్పడుతున్నట్లు వారు ఆరోపించారు. ఇప్పటికైనా ఇటువంటి చవకబారు ఆరోపణలు చేయడం మానుకోవాలని వారు హితవు పలికారు. ఈ సమావేశంలో పలువురు వైసిపి నాయకులు వున్నారు.

## కొత్త ఒరవడికి సుబ్బారెడ్డి శ్రీకారం



**వింజమూరు,ఫిబ్రవరి4,ప్రభాతవార్త :** రాజకీయాల్లో ఎవరో వస్తారని ఏదో చేస్తారని కాకుండా తన సొంత నిధులు వెచ్చించి సుమారు మూడున్నర కిలోమీటర్ల రోడ్డు మరమ్మత్తు పనులను చేయించిన ఘనత వింజమూరు ఎంపిటిసి సభ్యురాలి భర్త వనిపెంట వెంకటసుబ్బారెడ్డి కే దక్కుతుందన్నారు. వింజమూరు బిసికాలనీ నుండి రావిపాడు, కాటేపల్లి, మాధవనగర్ గ్రామాలకు వెళ్ళాలంటే అడుగడుగునా భారీ గోతులు అడ్డదిడ్డమైన గతుకులు ఈరోడ్డు ఎక్కాలంటేనే వాహనదారులకు ముచ్చెమటలు పడుతున్నాయి. నిత్యం వింజమూరు పట్టణానికి వందల సంఖ్యలో వాహనాల్లో ప్రజలు రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. గడిచిన నాలుగున్నర ఏళ్ళలో ఈ రోడ్డు మరమ్మత్తులపై ఏ ఒక్కరూ కన్నెత్తి చూసిన పాపాన పోలేదు. అనేకమార్లు ప్రజా ప్రతినిధులు ఈ మార్గంలో ప్రయాణించినా దాన్ని పట్టించుకున్న పాపానపోలేదు. ఇలాంటి సమయంలో వనిపెంట సుబ్బారెడ్డి తమ సొంత నిధులు వెచ్చించి రోడ్డు మరమ్మత్తులు చేపట్టడంతో రావిపాడు, కాటేపల్లికి చెందిన ప్రజలు సుబ్బారెడ్డిని అభినందిస్తున్నారు. వింజమూరు మండలంలో ఎంతోమంది రాజకీయ ఉద్దండులున్నా అనతికాలంలో రాజకీయంలోకి ప్రవేశించిన వనిపెంట సుబ్బారెడ్డి మండల రాజకీయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాడు. రాజకీయాల్లో అంచలంచెలుగా ఎదుగుతూ మండలంలోని 12పంచాయతీల్లో తనకంటూ ఒక బలమైనవర్గాన్ని ఏర్పాటు చేసి మండల రాజకీయాలను శాసించే స్థాయికి వెళ్ళాడు. వింజమూరు పట్టణంలో గతంలో తాగునీటి ఉద్యమాన్ని సుమారు 45రోజులపాటు చేపట్టి జిల్లా నియోజకవర్గ స్థాయి నేతలను వింజమూరుకు రప్పించి స్పష్టమైన హామీ ఇచ్చేంతవరకు ఉద్యమాన్ని కొనసాగించాడన్నారు. అంతేకాకుండా ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు సమయంలో సమైక్యాంధ్రాకోసం ఉద్యమాన్ని నడిపి నియోజకవర్గంలోని వింజమూరు మండలంలో చేపట్టిన కార్యక్రమాలు అలనాడు జిల్లాలో చర్చనీయాంశమైంది. మండల స్థాయిలో జరిగే ఎన్నికల్లో తాను అనుకున్న అభ్యర్థిని గెలిపించుకునేందుకు ఎంత పెద్దస్థాయి నేతనైనా ఎదిరించి వారి గెలుపుకు పోరాటం చేస్తాడు. సుదీర్ఘ రాజకీయ కుటుంబం నుండి వచ్చిన వారికి సైతం ఎదురొడ్డి నిలబడి రాజకీయాలను శాసిస్తున్నాడు. నిత్యం ఏదో ఒకచోట సొంత నిధులను వెచ్చిస్తూ అభివృద్ధి కార్యక్రమాల్లో విరివిగా పాల్గొంటూ ప్రజల మన్ననలను పొందుతున్నారు.

## క్యాన్సర్ వ్యాధి పట్ల తగు జాగ్రత్తలతో అవగాహన పెంపొందించుకోవాలి




**కావలి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :** క్యాన్సర్ వ్యాధి పట్ల జాగ్రత్తలతో కూడిన అవగాహన పెంపొందించుకోవాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐయంఎ) అధ్యక్షులు, ఏరియా వైద్యశాల మాజీ సూపరింటెండెంట్ ప్రముఖ గుండె వ్యాధి నిపుణులు డాక్టర్ కామంచి సుబ్బారావు తెలిపారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం కావలి ప్రభుత్వ బిసి కళాశాల బాలిక వసతి గృహం, బిసి బాలికల వసతి గృహంలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కలిగించారు. ఈ సదస్సుకు డాక్టర్ కె.సుబ్బారావు అధ్యక్షత వహించి మాట్లాడారు. మహిళలు, విద్యార్థినులు ఈ వ్యాధి పట్ల అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఆరోగ్య విషయంలో ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వుండకూడదన్నారు. ఐయంఎ ప్రజలకు అందుబాటులో వుంటూ సేవలందిస్తుందన్నారు. ఈ సదస్సులో డాక్టర్ బెజవాడ రవికుమార్ క్యాన్సర్‌పై జాగ్రత్తలు,సూచనలు అందజేశారు. డాక్టర్ ఉష, డాక్టర్ ఉషారాణి, డాక్టర్ పద్మజ, డాక్టర్ రాష్మి, డాక్టర్ రమ్య, డాక్టర్ గోపి, డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ లక్ష్మి, డాక్టర్ వెంకటేష్, డాక్టర్ రేవంత్‌లు క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు. వసతి గృహ సంక్షేమాధికారులు విజయలక్ష్మి, నాగేశ్వరి, విశ్రాంతి అధికారి బాషా, తదితరులు పాల్గొన్నారు. ఐయంఎ కార్యదర్శి డాక్టర్ గోపి కుటుంబం స్వీయ నిధులతో రెండు హాస్టళ్ళలోని విద్యార్థినులకు 200 దుప్పట్లు, ఆహార పదార్ధాలు అందజేశారు. విద్యార్థినుల ప్రశంసలు అందుకున్నారు.ఈ కార్యక్రమంలో ఐయంఎతో పాటు ఉమెన్ డాక్టర్స్ వింగ్, పింక్ హెల్త్ మిషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ సదస్సు జరిగింది.

## జొన్నవాడ దేవస్థానం చైర్మన్‌గా మోర్ల మురళీ



**బుచ్చి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానం చైర్మన్‌గా మోర్ల మురళీ ఖరారు అయినట్లు తెలిసింది. ప్రస్తుతం వున్న పాలక మండలి పదవి కాలం పూర్తి కావడంతో ఆలయం నూతన చైర్మన్‌గా మోర్ల మురళీ పేరును ఖరారు చేస్తు అధినాయకుడు దేవాదాయశాఖ అనుమతికి పంపించినటు ్ల తెలిసింది. మురళీతోపాటు పాలక మండలిలో ఇటీవల ఖాళీ అయిన నందకుమార్ స్దానంలో మరొక కొత్త నాయకుడ్ని, అలాగే ఇంకొక కొత్తనాయకుడు పేరు కూడా జాబితాలో పంపించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. మరో రెండో రోజులలో జొన్నవాడ దేవస్దానంన చైర్మన్‌గా మోర్ల మురళీ పేరు ప్రకటించనున్నట్లు సమాచారం

## బిసిల సమగ్రాభివృద్ది సంక్షేమం టిడిపితోనే సాధ్యం



**కలువాయి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** రాష్ట్రంలో బిసిలో సమగ్రాభివృద్ధి సంక్షేమం,తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమౌతుందని వెంకటగిరి నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణా తెలిపారు. ఆదివారం కలువాయిలోని స్దానిక పార్టీ కార్యలయం నందు జయహోబిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కురుగొండ్ల మాట్లాడుతు రాష్ట్రంలో బిసి ల గురించి పట్టించుకునే దాఖలాలు లేకుండా పోయిందని బిసిలకు పదవులు ఇచ్చి ఉచ్చవ విగ్రహాలుగా నిలిపిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఈ సందర్బంగా అన్నారు.ఒక్క అవకాశం అంటు అధికారంలోకి వచ్చిన జగన్ బిసిలను నమ్మించి మోసగించాడని విమర్శించారు.ప్రతి గ్రామంలో జగన్ దుర్మార్గపు పాలనపై చర్చి జరగాలని అంటు వైసిపి ప్రభుత్వంపై తీవ్రంగా విమర్శలు చేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బులిగల మస్తాన్‌యాదవ్ మాట్లాడుతు రాష్ట్రంలో సామాజిక న్యాయం జరగాలన్నా చంద్రబాబునాయుడు తోనే సాధ్యమౌతుందని బిసిలందరు ఏకమై గత ప్రభుత్వంలో బిసిలకు చేసిన మేలును గుర్తుపెట్టుకొని మరలా తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొని రావాలని ఈ సందర్బంగా ఆయన అన్నారు.ఈకార్యక్రమంలో బిసి నాయకులు అరిబోయిన మల్లికార్జునయ్య మాట్లాడుతు మండలంలో పార్టీ బలోపేతానికి నాయకత్వంపై పై స్దాయి నాయకులు,మార్పులు,చేర్పులు చేపట్టేవిధంగా నాయకత్వాన్ని బలోపేతం చేసే విధంగా కృషి చేయాలని అన్నారు.ఈ క్రమంలో పార్టీ మండలాద్యక్షులు వెంకటేశ్వర్లు నాయుడు మాట్లాడుతు మండలంలో త్వరలో నూతన నాయకులు రాబోతున్నారని,పార్టీ బలోపేతం అవుతుందని అనడంతో సభలో ఉన్నవారు ఒక్కసారి సంభ్రమాశ్చర్యాలకు గురైయ్యారు. కొత్తనాయకుడు ఎవ్వరంటు చర్చించుకున్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య, రాష్ట్ర నిర్వాహణ కార్యదర్శి మునుస్వామి,బిసి సెల్ అద్యక్షులు సదాశివం, నియోజకవర్గ కార్యదర్శి గద్దం కిషోర్‌రెడ్డి,మండల ప్రధానకార్యదర్శి పీర్ల సోమయ్య, చీపినాపి సర్పంచ్ పెంచలయ్య, పార్టీ టౌన్ అద్యక్షులు చిల్లకూరు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవిలో నీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక చర్యలు




**కోవూరు ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** కోవూరు మండలంలోని అన్ని గ్రామాలలో రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని ఎక్కడ కూడా మంచినీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపిపి టి పార్వతి పేర్కొన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో ఆదివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా మాట్లాడుతు ఐసిడిఎస్ శాఖకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై తల్లుకు అవగాహన కల్పించడమే కాకుండా పోషకాహారాన్ని క్రమం తప్పకుండా అందించేలా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు . వ్యవసాయశాఖ ప్రస్తుత సీజనల్‌లో రైతులక అందుబాటులో ఉండి సలహాలు,సూచలనపై దృష్టి పెట్టాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని కోవూరు మండలాన్ని ఆదర్శంగా తీర్చి దిద్దాలని అన్నారు.ఈ సందర్బంగా నూతనంగా పదవీ బాద్యతలు స్వీకరించిన ఎంపిడిఓ ఆంజనేయుల్ని బొక్కేతో ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర వ్యవసాయ సలహామండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి,కోవూరు ఎఎంసి చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షులు నరసింహుల్‌రెడ్డి,జడ్‌పిటిసి సభ్యురాలు శ్రీలత, పడుగుపాడు సొసైటీ చైర్మన్ ఆర్.మల్లికార్జునరెడ్డి,ఇఒఆర్‌డి నాగురువలి,వివిధశాఖల అధికారులు,ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు,పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ రహిత సమాజం కోసం కృషి



నెల్లూరు ఫిబ్రవరి 4, ప్రభాతవార్త–వైద్యం క్యాన్సర్ రహిత సమాజం కోసం ప్రతిఒక్కరు కృషిచేయాలని మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్, ఆ ఆసుపత్రి సెంటర్ డాక్టర్ బిందుభార్గవిరెడ్డి పేర్కొన్నారు. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఆదివారం సాయంత్రం నగరంలోని దుర్గామిట్టలో ఉన్న ఎంజీబి మాల్ ఆవరణలో ప్రజలకు మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బిందుభార్గవిరెడ్డి మాట్లాడుతూ రోజురోజుకి క్యాన్సర్ రోగులు ఎక్కువ అవుతూండడం బాధాకరమన్నారు. క్యాన్సర్ సోకకుండా ఉండేందుకు పొగాకు ఉత్పత్తులైన బీడి, సిగరెట్, ఖైనీ, గుట్కా, తంబాకు, గంజాయి, మద్యపానాలను వాడకూడదన్నారు. అలాగే ఆహారపు అలవాట్లను కూడా మార్చుకుని జెంక్‌తినుబండారాలను తినడం మానుకుంటే, తద్వారా ఈ క్యాన్సర్‌ని అరికట్టవచ్చున్నారు. క్యాన్సర్ సోకితే ఆకుటుంబం ఆర్ధికంగా చితికిపోవడమే కాకుండా, తిరిగి కోలుకోవడం ఎంతో కష్టమన్నారు. క్యాన్సర్ నివారణలో భాగంగా ప్రతిఒక్కరు ముందస్తు క్యాన్సర్‌ని గుర్తించే స్క్రీనింగు పరీక్షలను చేయించుకోవడం మంచిదన్నారు. తద్వారా మొదటి దశలోనే క్యాన్సర్‌ని గుర్తించడం ద్వారా క్యాన్సర్ లేకుండా పూర్తిగా నయం చేసుకోవచ్చని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు క్యాన్సర్‌పై పలు ప్రశ్నలు అడిగారు. వైద్యులు వారి సందేహాలను తీర్చారు. అనంతరం మెడికవర్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ డాక్టర్ల చేత ఉచిత స్క్రీనింగు పరీక్షలకు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. విజయ డ్యాన్స్ అకాడమీ చిన్నారులచేత క్యాన్సర్‌పై సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఆ చిన్నారులకు బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందచేసిన ఎంజిబి మాల్ యాజమాన్యం, రాజు ప్రొవిజన్స్, డ్రైఫ్రూట్స్ నాగరాజులకు బింద మెమొంటోలను అందచేసి, కృతజ్ఞతలు తెలిపారు. మెడికవర్ నర్సింగ్ స్టాఫ్ క్యాన్సర్ థీమ్స్‌పై ఫ్యాషన్‌షో, ఫ్లాష్ మాబ్ నిర్వహించారు. మొదట బిందుభార్గవిరెడ్డి, మెడికవర్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సెంటర్ హెడ్ డాక్టర్ ధీరజ్‌రెడ్డిలు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆ ఆసుపత్రి వైద్యులు ఎస్ అవినాష్, జి రంగరామణ్, ఎన్ శ్రీవిద్య, కె శ్రీనివాసరెడ్డి, పిజిఎస్ఆర్ ప్రియ, జి నవీన్‌రెడ్డి, రమేష్‌బాబు, నవనీత్‌రెడ్డి, ఆ ఆసుపత్రి పలుశాఖలకు చెందిన విభాగాధిపతులు, నర్సింగ్ స్టాఫ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్వేపల్లి ఆణిముత్యం కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ముత్తుకూరు,ఫిబ్రవరి4,ప్రభాతవార్త సర్వేపల్లి నియోజకవర్గ గుండెల్లో వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి గూడుకట్టుకుని ఉన్నారని మండల ఎంపీపీ గండవరం సుగుణ అన్నారు.ఆదివారం యాక్సిస్ బ్యాంక్ వద్ద ఉన్న వైయస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద కోర్టు దొంగతనం కేసులో వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి నింధితుడని టిడిపి దృష్పచారం చేసిందని,అవి ఏవి పనిచేయలేదని సిబిఐ క్లీన్‌షిట్ ఇవ్వడంతో స్థానిక నాయకులందరూ కలిసి హర్షం వ్యక్తం చేశామన్నారు.టిడిపి నాయకులు ఎన్ని పైఎత్తులు వేసినా రాబోయే ఎన్నికల్లో కాకాణి గోవర్ధన్‌రెడ్డి బంపర్ మెజారిటీతో గెలుస్తారని,ఎలక్షన్స్ ఎప్పుడు వస్తాయా టిడిపి నేతలకు బుద్ధి చేప్పే విధంగా ఎదురుచూస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో కాకుటూరు లక్ష్మణ్‌రెడ్డి,అన్నాబత్తిన కృష్ణవేణి,గండవరం సూరి,అగ్ని నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు డుమ్మా ఆగ్రహం




**వరికుంటపాడు,ఫిబ్రవరి 4,ప్రభాతవార్త :** మూడు నెలలుకు ఓ సారి జరిగే మండల సర్వసభ్యసమావేశానికి అన్ని శాఖల అధికారులు హాజరుకావడంలేదని,కనీసం సమాచారం కూడా లేకుండా మీటింగ్ కు హాజరుకాకపోవడం పై సొసైటి అధ్యక్షుడు గుంటుపల్లి రామాంజనేయులు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేయడంతో పాటు ఆ అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామన్నారు.ఆదివారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో ఎంపీపీ గవదకట్ల వెంకటలక్ష్మమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్యసమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య శాఖల అధికారులు హాజరుకాకపోవడం ఒక ఎత్తు అయితే ఎంపిటిసి సభ్యులు సమయానికి రాంకపో వడంతో సభ చాలా ఆలస్యంగా ప్రారంభం అయ్యింది.ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ కు సంబందించి సచివాలయ భవనాలను పంచాయతీలకు అప్పచెప్పినట్లు ఎఈ తెలుపుడంతో తూర్పు రొంపిదొడ్ల పంచాయతీ కార్యదర్శి వెంకటకృష్ణయ్య అభ్యంతరం తెలిపారు.సచివాలయాలు పూర్తి స్థాయిలో పూర్తి కాకుండానే ,కనీస మౌళిక వసతులు కల్పించకుండానే అప్పగించినట్లు చెప్పడం విడ్డురంగా ఉందని నిలదీయడంతో సమావేశం ఒక్కసారిగా వేడెక్కింది.అధికారులే శాఖల పని తీరులపై అసహనం వ్యక్తం చేయడం అక్కడకి వచ్చిన వారికి అర్థం కాని పరిస్థితి నెలకొంది.ఈ సందర్భంగా సొసైటి అధ్యక్షుడు గుంటుపల్లి రామాంజనేయులు మాట్లాడుతూ మండలంలో 18 శాఖల అధికారులు ఉండగా కనీసం 10 శాఖల అధికారులు కూడా హాజరుకాలేదంటే వరికుంటపాడు మండలంలో అధికారులు పనీ తీరును ఎండగడుతుందనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రానికి వరికుంటపాడు మండలం సుదూర ప్రాంతంలో ఉండడంతో ఉన్నతాధికారులు పట్టించుకోరనే ఉద్దేశంతో మండలంలో పని చేసే వివిధ శాఖల అధికారులు వారు ఆడిందే ఆటగా పాడిందే పాటగా సాగుతుందనీ,కనీసం పంచాయతీ కార్యదర్శులు కూడా పూర్తి స్థాయిలో హాజరుకాలేదంటే మండల సమావేశంపై అధకారులు వ్యవహరించే తీరును ఎండగట్టవచ్చున్నారు.జీతం తీసుకున్నప్పుడు అందుకు తగినట్లు పని కూడా చేయాలనీ హితవు పలికారు.అనంతరం వివిధ శాఖల పై సమీక్ష నిర్వహించారు.అలాగే వైద్య సేవలందించడంలో ప్రతిభను చాటిన సిహెచ్‌వో రాజశేఖర్‌రాజును శాలువతో ఎంపీపీ,సొసైటి అధ్యక్షుడు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమములో ఎంపిడిఓ చేవూరి శ్రీదేవి,ఎంఈఓ షావుద్దిన్,రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ సాయి కిరణ్,వ్యవసాయాధికారి రవికుమార్,పిఆర్ ఎఈ నందకిషోర్,ఆర్‌డబ్లుఎస్ ఎఈ హని నిస్సి,వైద్యాధికారి కరిష్మా ,ఐసిడిఎస్ సూపర్ వైజర్ కళావతి ఎంపిడిఓ కార్యాలయ ఎఓ వేణుగోపాల్ ,సీనియర్,జూనియర్ సహాయకులు సీతారామాంజనేయులు,రామకృష్ణారెడ్డి ఇతర శాఖల అధికారులు,ఎంపిటిసి సభ్యులు,సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు వత్తిడిని జయించి విజయం సాధించాలి



**వింజమూరు,ఫిబ్రవరి4,ప్రభాతవార్త :** విద్యార్థులు రానున్న పరిక్షల సమయంలో మానసిక వత్తిడిని జయించి విజయం ఫలితాల్లో విజయాన్ని సాధించాలని రిటైర్డ్ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ మాశిలామణి పేర్కొన్నారు. ఆదివారం వింజమూరులోని వైఆర్‌జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (అపస్) ఆధ్వర్యంలో ఉదయగిరి నియోజకవర్గస్థాయి ప్రతిభాపాటవ పరిక్షల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రధానం గావించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిక్ష సమయం ఆసన్నమైందని విద్యార్థులు మానసిక వత్తిడికి గురవుతారని , విద్యార్థుల తల్లిదండ్రులు కూడా మానసిక వత్తిడికి గురవుతుంటారన్నారు. కొంతమంది విద్యార్థులు ర్యాంక్‌ల సాధన లక్ష్యంగా పెట్టుకొని నిద్రహారం మానేసి చదువుతుంటారన్నారు. రోజువారి పరిక్షలు, వారాంతపు పరిక్షలు ఇలా పరిక్షల సమయంలో పరిక్షలు వ్రాసి చదవును భారంగా భావించి చదువులో వెనుకబడి పోతారని అలాంటి విద్యార్థులు వత్తిడిని జయించి తమ లక్ష్యాన్ని చేరుకోవాలని . పరిక్షల్లో మంచి మార్కులు తెచ్చుకోవాలనే తపన , తాపత్రయంతో చదవడం కాకుండా మానసిక ప్రశాంతతతో చదివి లోపాలను అధిగమించి విజయం సాధించాలన్నారు. అనంతరం బిజెపి నాయకులు ముడమాల రమేష్ మాట్లాడుతూ అపస్ సంఘం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లోని ప్రతిభాపాటవాలను వెలికితీసేందుకు ఇలాంటి టాలెంట్ టెస్ట్‌లు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈపరిక్షలకు నియోజకవర్గంలోని 51పాఠశాలల నుండి 412మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. వారందరూ విజేతలేనని అభివర్ణించారు. అనంతరం ప్రథమ బహుమతిని కలిగిరిమండలం సిద్దనకొండూరు జడ్పీహెచ్ఎస్ కు చెందిన వి.ధనుష్ సాధించాడు. వింజమూరు మండలం గుండెమడకల జడ్పీహెచ్ఎస్‌పాఠశాలకు చెందిన విద్యార్థి కెఎస్ఎస్ తన్మయ్ ద్వితీయబహుమతి, వింజమూరు బాలుర ఉన్నతపాఠశాలకు చెందిన వై.నిఖిల్ తృతీయ బహుమతిని సాధించారు. జలదంకి జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు చెందిన పివిఎల్ తేజశ్రీ చతుర్థబహుమతి , తిమ్మారెడ్డిపల్లి పాఠశాలకు చెందిన కె.మధుసూధన్ 5వ బహుమతి, జడ్పీఎస్ వింజమూరుకు చెందిన యు.అభిలాష 6వ బహుమతి, జలదంకి జడ్పీహెచ్ఎస్ విద్యార్థి పి.రోషిని 7వ బహుమతి, గుండెమడకల జడ్పీహెచ్ఎస్ ఎ.శ్రీనివాసులు 8వ స్థానం, వింజమూరు జడ్పీహెచ్ఎస్ విద్యార్థి ఎస్.మహీత్ 9వ స్థానం, జలదంకి జడ్పీహెచ్ఎస్ విద్యార్థిని బి.వినోదిని 10వ స్థానం సాధించారు. వీరికి బహుమతులను డాక్టర్ కె.మాశిలామణి, ఎన్.అంకిరెడ్డి, డాక్టర్ షఫీబాషా, కర్నాటి ప్రసాద్‌రెడ్డి, యాళ్ళ మాల్యాద్రి, ఇ.వి.సుబ్బారెడ్డి,ఎవివి మాలకాండేశ్వరరావ్, ఇవివి చలమయ్య, పి.శివారెడ్డి, పి.కృష్ణారెడ్డిలు సమకూర్చారు. మాధవరపు నాగేంద్రమెమోరియల్ ట్రస్ట్ టాలెంట్‌టెస్ట్‌కు హాజరైన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు భోజనవసతిని కల్పించారు. ఈకార్యక్రమంలో అపస్ నాయకులు టి.వెంగళ్‌రెడ్డి, జిమాధవరెడ్డి, వెంగళరావ్, వివిచలమయ్య, కె.మధుసూధన్‌రెడ్డి, ఎం.శ్రీనివాసులురెడ్డి , విద్యార్థులు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రానున్నది టిడిపి.జనసేన ప్రభుత్వమే



**కోవూరు,ఫిబ్రవరి4ప్రభాతవార్త** త్వరలో జరగనున్న ఎన్నికలలో టిడిపి,జనసేన ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని జిల్లా జనసేన ఆధ్యక్షుడు మనుక్రాంత రెడ్డి తెలిపారు. కోవూరులోని గుమ్మళ్లదిబ్బ గ్రామంలో ఆదివారం రెండు పార్టీలుసంయుక్తంగా కలసి టిడిపి,జనసేన జెండాను అవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జనసేన,టిడిపిసంయుక్తంగా కలసి జెండా ఆవిష్కరణ చేయడం రాష్టంలోనే కోవూరులోనే ప్రధమమని ఈ సందర్బంగా ఆయనపేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలోని పదిసీట్లను జనసేన,టిడిపి కలసి విజయం సాధిస్తామని దీమా వ్యక్తం చేశారు.వైసిపి విముక్తి ఆంధ్రప్రదేశ్ వుండాలి అన్నదే తమ ఉమ్మడి అశయం అన్నారు. ప్రస్తుతం రాష్టంలో రాక్షస పాలన తప్ప రామ రాజ్యం లేదన్నారు. ప్రజలు కూడా ప్రజా ప్రభుత్వం ఎప్పుడు వస్తుందోనని ఎదురు చూస్తున్నారన్నారు.టిడిపి ఇన్‌చార్జ్ దినేష్ రెడ్డి మాట్లాడుతూ టిడిపి,జనసేన మైత్రి రానున్న రోజులలో కూడా ఇదే విదంగా కలసి పోరాడుతామన్నారు. రాక్షస పాలనకు తెరదించి ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేయడమే తమ లక్ష్యమన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మల్లా రెడ్డి, బాల్ రవి, శ్రీకర్ రెడ్డి, వెంకట్,ఉయ్యూరు వేణు, వెంకటరమణమ్మ, హరిబాబు, వెంకటేశ్వర్లు, పెంచలయ్య, చిన్నయ్య, జనసేన నేతలు శ్రీనివాసులు రెడ్డి,మున్వర్ భాషా, ఆల్తాఫ్,తన్మయ్,చంద్రయ్య, రమేష్, తదితరులున్నారు. జెండా అవిష్కరణ సందర్బంగా ఇరు పార్టీ నాయకులకు పూలవర్షంతో స్వాగతం పలికి భారీ గజమాలతో సత్కరించారు.

## జాతీయ పోటీల్లో మెడల్ సాధించడం కావలికి గర్వకారణం



**కావలి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** ఎలాంటి కోచ్ సహాయం లేకుండా స్వయం కృషితో కావలి పట్టణ జెండా చెట్టు సెంటర్‌కు చెందిన షేక్ హుస్సేన్ జాతీయ పోటీలలో మెడల్ సాధించడం కావలికే గర్వకారణమని కావ్య ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, టిడిపి నేత దగుమాటి వెంకట కృష్ణారెడ్డి అభినందించారు. ఆదివారం కావలి ముసునూరులోని కావ్య కృష్ణారెడ్డి కార్యాలయంలో క్రీడాకారుడు షేక్ హుస్సేన్‌ను ఆయన దుశ్శాలువాతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా కావ్య మాట్లాడారు. ఈ నెల 2వ తేది ఢిల్లీలో జరిగిన రెండవ ఐజిఫ్ నేషనల్ గేమ్స్‌లో ఎయిర్ రైఫిల్ పది మీటర్ల విభాగంలో కావలి జెండా చెట్టు సెంటర్‌కు చెందిన షేక్ హుస్సేన్ మొదటి స్థానంలో నిలిచి కావలి బావుటాను ఎగురవేసిన ఘనత ఆయనకు దక్కిందన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి మెడల్స్ మరెన్నో సాధించి కావలి పట్టణానికి మంచిపేరు తీసుకురావాలని కోరారు.

## జగనన్న ఇళ్ళ పట్టాల రిజిస్ట్రేషన్లు



**అల్లూరు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** జగనన్న ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ల కార్యక్రమాన్ని గత మూడు రోజుల నుండి అల్లూరు మండలంలోని సచివాలయాలు, పంచాయతీ కార్యాలయాలు, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో నిర్వహిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 35 లక్షల ఇళ్ళ పట్టాలను రిజిస్ట్రేషన్లు చేయాలని జగనన్న ప్రభుత్వం ఆదేశించడంతో ఆదివారం కూడా అల్లూరు సబ్‌రిజిస్ట్రార్ లక్ష్మిప్రసన్న అన్ని సచివాలయాలు జరుగుతున్న రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పర్యవేక్షించారు. అల్లూరు వన్, మోపూరు, సింగపేట సచివాలయాలలో పంచాయతీ సెక్రటరీ వరప్రసాద్, అల్లూరు 2 సచివాలయం పెనుగొండయ్య, అల్లూరు 3,4 సచివాలయాలలో పంచాయతీ సెక్రటరి హరి, విఆర్వో సలాం, రంతుల్లా ఇళ్ళ పట్టాలను రిజిస్ట్రేషన్లు చేయడంలో నిమగ్నమయ్యారు.

## టీడీపీలో చేరిన వైసీపీ నేతలు



**నెల్లూరు ఫిబ్రవరి 4, ప్రభాతవార్త–వైద్యం** రూరల్ నియోజకవర్గం పరిధిలోని 26వ డివిజను డ్రైవర్స్ కాలనీకి చెందిన స్థానికులు, 17వ డివిజన్ వడ్డిపాలెంకి చెందిన యువత ఆదివారం నగరంలోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిల సమక్షంలో టీడీపీలో చేరారు. శ్రీధర్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డిలు వారికి పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో త్వరలో ఎన్నికలు వస్తున్న తరుణంలో టీడీపీ జనసేనల కూటమి అధికారంలోకి రానుందని, చంద్రబాబు సీఎం ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు సీఎం కావాలన్నాడు. వైసీపీని వదిలి టీడీపీలో చేరినా, నాతోపాటే టీడీపీలో చేరుతున్న వారందరినీ గుర్తుంచుకుని ఎల్లవేళలా వారికి అండగా ఉంటానని శ్రీధర్‌రెడ్డి అన్నాడు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబిర్‌ఖాన్, ఊరందూరు సురేంద్రబాబు, బూడిద పురుషోత్తం యాదవ్, ఊటుకూరు దత్తాత్రేయ, పంట్రంగి అజయ్, గుంజి శ్రీనివాసులు, ఉయ్యాల రవీంద్ర ఉప్పాల వెంకటేశ్వర్లు, బట్టా గిరిధర్, వల్లెపు బాబు, వల్లం విజయ్, నాగరాజు రావూరు శివప్రసాద్, నరసింహ ముదిరాజ్, గుంజి శ్రీకాంత్, చిన్నమస్తానయ్య, వంశి, చైతన్య, సుచిత్, ఇలియాజ్, గౌస్‌బాషా, ఉయ్యాల మహేష్, నరసింహ, చక్రధర్, సుమన్, వెంకటరమణ, వెంకటేష్, శీనయ్య, ఏడుకొండలు, కృష్ణారెడ్డి, మాదవి, నెల్లూరు అనూష, డి ప్రశాంతి, రాము, వాకాటి హరిబాబు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ వ్యవస్థలా మండల పరిషత్




**కోవూరు,ఫిబ్రవరి4ప్రభాతవార్త** యంపీపీ,యంపీటీసిలు ఒక కుటుంబ వ్యవస్థలా కలసి కట్టుగా వుండి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ సలహామండలి సభ్యుడు నిరంజన్ బాబు రెడ్డి అన్నారు. కోవూరులోని మండలపరిషత్ సమావేశ మందిరంలో ఆదివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వాలంటీరు వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజల ముంగిటకే ప్రభుత్వ పధకాలను అందిస్తున్న ఎకైక ప్రభుత్వం వైసిపినేని అన్నారు. ప్రతి ఒక్కరు గ్రామంలో సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం వుందన్నారు. గత నాలుగన్నార సంవత్సరాలుగా యంపీడీఓగా పనిచేసిన శ్రీహరి ప్రతి ఒక్కరికి అందుబాటులో వుండటమే కాకుండా సమస్యల పరిష్కారానికి కృషి చేయడం వలన ప్రజ ప్రతినిధులైన తమకు ఎంతో ఆనందంగా వుందన్నారు. యంపీటీసిసభ్యులు తమను గెలిపించిన ప్రజా సమస్యల పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కోవూరుఏయంసీ ఛైర్మన్ రాధాకృష్ణా రెడ్డి,యంపీపీ టి.పార్వతి, జడ్‌పిటీసి సబ్యురాలు శ్రీలత, యంపీడీఓ వి.అంజనేయులు, మండల ఉపాధ్యక్షుడు నరసింహా రెడ్డి, సొసైటీ చైర్మన్ ఆర్.మల్లిఖార్జున రెడ్డిలు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో యంపీటీసిలు, సర్పంచ్‌లు,పంచాయితీ కార్యదర్శులు వివిద శాఖల అధికారులు వున్నారు.

## యువ ఉద్యోగులకు రేవూరు కళాధర్ ఆదర్శం




**కావలి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త** పంచాయతీరాజ్ శాఖలో నేటి యువ ఉద్యోగులకు రేవూరు వెంకట కళాధర్‌రావు ఎంతో ఆదర్శమని బాపట్ల జిల్లా పంచాయతీరాజ్ అధికారి రమేష్ తెలిపారు. కావలి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఆదివారం విస్తరణాధికారిగా పదవీ విరమణ చేసిన రేవూరు కళాధర్‌రావుకు ఘనసత్కారం లభించింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 32 సంవత్సరాలు కావలి, ఉదయగిరి ప్రాంతాలలో పంచాయతీరాజ్ శాఖలో కళాధర్ విశేష సేవలందించారన్నారు. ఎటువంటి విమర్శలు లేకుండా విధుల్ని విజయవంతంగా నిర్వహించారన్నారు. పలు మండలాలలో ఎండివోగా పనిచేసి విస్తరణాధికారిగా పదవీ విరమణ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో గుడ్లూరు ఎండివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు అధ్యక్షత వహించి మాట్లాడారు. విధి నిర్వహణలో అంకితభావంతో కళాధర్ పనిచేశారన్నారు. మండల పరిషత్ వ్యవస్థకు వన్నెతెచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కావలి ఎండివో కృష్ణమోహన్, ఎవో శ్రీధర్‌బాబు, అల్లూరు మండల పరిషత్ ఎవో గోవిందరాజు, దీక్షితులు, రాజు, ఎపియం కాంతారావు, విశ్రాంత రెవెన్యూ ఉద్యోగి బదరీ తదితరులు కళాధర్ సేవలు కొనియాడారు. రేవూరు కళాధర్ మాట్లాడుతూ మూడు దశాబ్దాల పాటు సహచర సిబ్బంది, ఉన్నతాధికారుల సహకారంతో సేవలందించానన్నారు. తనకు ఉద్యోగం రావడంలో మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు ఎంతో సహకరించారన్నారు. అనంతరం రేవూరు కళాధర్‌ను ఘనంగా సత్కరించారు.